వాహినివారి 'బంగారుపాప'

ఇంత ఎక్కువ సెంటిమెంట్సువున్న చిత్రం తెలుగులో యిప్పటికి రాలేదు

చిత్ర సమీక్ష

మల్హార్

మొన్న, అంటే 16 తేదీ ఉదయం, పారగన్ టాకీస్‌లో వాహినీవారి "బంగారుపాప" చిత్రానికి "ప్రివ్యూ" ఇచ్చారు. "ప్రివ్యూ" ఇవ్వకుండానే చిత్రాల్ని విడుదలచేసి, ప్రేక్షకాభిప్రాయం సేకరించుకున్న అనంతరమే "ప్రివ్యూ"ని ఇస్తూన్న ఈరోజుల్లో ధైర్యంతో వాహినీ "బంగారుపాప"ని చూపించారు. వీరి ధైర్యం మెచ్చుకోతగ్గది. మిగిలిన నిర్మాతలు కూడా ఈ ధైర్యానికి ఒరవడి దిద్దుకొని వుండం జరిస్తే ఎంతో బావుంటుంది.

"మల్లీశ్వరి"లాంటి అంతస్థు నందుకున్న చిత్రాన్ని డైరెక్టుచేసిన "వాహినీ బి. యన్. రెడ్డి" హస్తం — అంతకంటె ఎక్కువ అంతస్థులోనే "బంగారుపాపని" అందిస్తుందని అందరూ ఆశించారు అంతేకాదు. రామశర్మ, కృష్ణకుమారి, జమున, జయలక్ష్మి మొందలైన ఆర్టిస్టులు బి. యన్. ప్రతిభావంతమైన దర్శకత్వంకింద ఉత్తమస్థానాన్ని అందుకోగలరని కూడా అనుకున్నారు.

"బంగారుపాప" చిత్రం- నిజం చెప్పాలంటే కొంత నిరాశనే కలిగించింది. మల్లీశ్వరి స్టేండర్డుకంటె తక్కువ స్టేండర్డులోనే "బంగారుపాప" తయారయిందని ఒప్పుకోవాల్సివచ్చింది. దర్శకుడియొక్క ప్రచ్ఛన్నహస్తపు మెరుగులు— మల్లీశ్వరిలోనే చక్కగా కనిపించాయి కాని. కథమీద బి. యన్. ఇంకా కృషి చెయ్యాల్సి ఉండేదనిపించింది. సంభాషణలగురించి కూడా మరికొంత శ్రద్ధ తీసుకోవాల్సి ఉండేది.

"బంగారుపాప" కథని పాలగుమ్మి పద్మరాజు వ్రాశారు. ఇంటర్నేషనల్ షార్టు స్టోరీస్ కాంపిటీషన్‌లో ఒకసారి బహుమానాన్ని అందుకున్న ఈ రచయిత కల్పించి వచ్చిన పాత్రల చిత్రణ పరిపూర్ణంగా లేకపోవడం చూస్తే ఆశ్చర్యం కలుగకమానదు. చిత్రములో వున్న ఉజ్వలమైన పాత్ర - రంగారావు నటించిన కోటయ్య పాత్ర. కాని కథని బట్టీ, కథా వాతావరణాన్నిబట్టీ, మనస్తత్వాన్ని బట్టీ చూస్తే — నాయకుడికి మనోహర్ పాత్రే ప్రధానమైందిగా కనిపించింది. రచయిత అనవసరమైన పాత్రకి ప్రాధాన్యతనివ్వడంవల్లనే కోటయ్య పాత్రమీదే దృష్టినంతా కేంద్రీకరించి కథని మరో దారికి పట్టించేశాడు. పాత్రల్ని సృష్టించి ఆ తర్వాత నటుల్ని ఎన్నుకోకుండా ముందుగా నటుల్ని ఎన్నుకొని వాళ్ళనే మనస్సులో వుంచుకొని, కథనీ పాత్రల్నీ నడిపితే — ఇలానే తయారవుతుంది చిత్రం!!

కథా వాతావరణానికి పిత్రు వాత్సల్యాన్ని సిద్ధాంతీకరణంగా భావించేసి-గుండెల్లో నిప్పుల కుంపటిని పెట్టుకొని పైకి ఏమీ కనిపించకుండా తిరిగే మనోహర్ పాత్రకి — రచయిత గాని, దర్శకుడు గాని తగినంత ప్రాముఖ్యాన్ని ఇచ్చినట్లులేదు. నటుడు కొంత ప్రయత్నించినా స్క్రిప్టు లోపంవల్ల అది సరిగ్గా "రిజిస్టర్" కాలేదు. నటుడు జగ్గయ్య చేసిన ఈ ప్రయత్నానికి నా అభినందనలు.

పాలగుమ్మి పద్మరాజు సంభాషణలు సహజంగానే వున్నాయి. కాని కొన్ని కొన్ని సందర్భాలలో అనవసరంగా పాత్రల్ని సన్నివేశంలోకి రప్పించి ఇక గతిలేక ఏవో మాటల్ని అనిపించినట్టు కనిపిస్తోంది. ఇంక కొంచం కాలం సంభాషణలమీద కృషి జరిగివుంటే — ఈ లోపం కనిపించకపోయేది.

దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటల రచన చిత్రంగావుంది. సాహిత్యానికి ప్రాధాన్యత కనిపించదు. దేవులపల్లి వారిలోని "కవి" ఏమైపోయాడు? చిన్న చిన్న వాక్యాలు పాటలుగ చలామణీ అవుతున్నాయి. సంగీతప్రతిభతో చిన్నవాక్యాల్ని పాటల్ని అనిపించుతున్నారు.

1 "బ్రతుకు స్వప్నముగాదు. తందన వున్నమిగాదు"

2 "ఘుమ ఘుమ్లన గజ్జెలమోగ తకతైతకతై అడకే"

3 "నన్ను చూసి చిన్నది నవ్వుతూవున్నది" పాటల రచనా పోకడ ఇలావుంది.

◆ ◆ ◆

చిత్రంలో కొన్ని సన్నివేశాలు చిత్రం మీద ఇంకా కృషి జరగాల్సివుంది. ఉదాహరణకి ఒక్కటి చెప్తాను.

చిన్నపాప పరిగెత్తుకొంటూ రావడంలో - మనోహర్ కోసం తెస్తున్న టీ కప్పులు దాసీ చేతులోంచి కింద పడిపోతాయి. అవి కిందపడి పగిలిపోగానే దాసీది ఆ పాపని నానామాటలు అంటుంది. అక్కడే కూర్చుని వుంటాడు మనోహర్. లోపల్నించి అతని భార్య పార్వతి వచ్చి పాపని దుమదుమగానూ, విసురుగానూ మాట్లాడుతుంది. మనోహర్ ఇది చూసి పాపని కొంచెం మందలిస్తాడు. తర్వాత "షాట్"లో ఏడుస్తూన్న ఆ పాపని ఓదారుస్తాడు మనోహర్.

దీనిమీద కొంచం కృషిచేస్తే ప్రేక్షక హృదయాన్ని కరిగించే సన్నివేశంగా దీనిని చెయ్యవచ్చు. అంతేకాక మనోహర్ పాత్రకి బలంకూడా చేకూరివుండేది.

పాప ఏడుస్తూ వరండాలో కూర్చున్నట్లు చూపించారనుకోండి. ఒంటరిగా ఏడుస్తూ కూర్చున్న ఆ పసికూన్ని చూస్తాడు మనోహర్. భరించలేని వేదనతో గబగబావెళ్లి అక్కున చేర్చుకొని "పాపా" అంటాడు. ఇలాంటి షాట్స్‌వల్ల మనోహర్‌యొక్క పితృహృదయావేదన వ్యక్తం అయి ప్రేక్షకుడికి ఆ పాత్ర ఎక్కువ సన్నిహితం అవుతుందనుకుంటాను.

పాపా శేఖరుల ప్రేమసన్నివేశాలన్నీ — నాకు మల్లీశ్వరి చిత్రాన్ని జ్ఞాపకంచేశాయి. మల్లీ — నాగరాజులు రెండెడ్లబండిమీదపోయి తిరునాళ్లచూసివస్తారు. రకరకాల వినోదాలు, షాపులు, వస్తువులు తగ్గరాలు. బంగారుపాపలోకూడా అంతే. శేఖర్ పాపలు ఇద్దరూ సంతకిపోయివస్తారు. ఇంచుమించు అదే వాతావరణం నెలకొల్పబడింది. నూతిదగ్గర అమ్మలక్కలు పాపా శేఖర్‌లను గురించి మాటలనుకోవడం, ఇంకో "రామక షాట్" ఎన్నిచిత్రాల్లోనో ఇదివరకు మనం ఈ రకం షాట్స్‌ని చూసివున్నాం. అదేరకం మళ్లీ "బంగారుపాప"లో!

"ఉయ్యాల ఊగుతూ నాయకి పాటపాడడం" — ఇంకో "రామక షాట్". ఇదే బి. యన్. వేమనలో ఈ సన్నివేశాన్ని తీసుకొని వున్నాడు. "ఊగరా ఊయెల కూకూగు టూరేలా" అంటూ ఉయ్యాలపాట. "బంగారుపాప"లో పాప ఊగుతూ —

"యవ్వన మధువనిలో వన్నెలపూవుల ఉయ్యాల ఉయ్యేలా జంపాలా" అని పాడుతుంది.

ఉయ్యాల పాటలు, షాట్స్ ఎన్ని చిత్రాల్లోనో మనంచూస్తూనేవున్నాం. ఇందులో కూడా ప్రవేశ పెట్టాడు దర్శకుడు.

"వేమన"లో మాసిలి వాడు - తన మాతృదేశాన్ని నాశనంచేసుకొని గర్వపతి అయిందని వినగానే ఫల్లున తెంపమీద ఒక్కపెట్టు పెడతాడు.

సుమంగళి చిత్రంలోకూడా ఒక "చెంపపెట్టు" ఉంది. బంగారుపాపలో మామతి కోటయ్య పాపచెంపని ఫెళ్లుమనిపిస్తాడు. చెంపపెట్టు బి. యన్. దర్శకత్వంలో "రామక షాట్" అనుకుంటాను.

ఆ మధ్య అదే స్టూడియోలోంచి బి. ఎ. దర్శకత్వం కింద విడుదల అయిన పెద్దమనుషులు చిత్రంలో — "సెక్స్-థకన" ప్రవేశ పెట్టబడింది. బంగారుపాపలో కూడ మళ్లీ సెక్స్-థకన షాట్స్ తయారయి కూర్చున్నాయి.

— కూడంటి బి యన్. లాంటి ప్రతిభావంతుడైన దర్శకుడి దర్శకత్వంలో ఎన్ని "రామక షాట్స్" — ఈ బంగారుపాప చిత్రంలో కనిపిస్తున్నాయో!

చిత్రంలో — చినపాప పెదపాప ఇద్దరూ పాటలు పాడేరు. సెల్యులాయిడ్‌లో వయస్సు మారింది కాని గొంతుక చిననాటినుంచీ పెద్దదయిందాకా ఒక్కలాగే వుంది దీనికి కారణం చిన్నపాపకి పెద్ద పాపకి ప్లేబేక్ పాడింది ఒక్కరే. చిన్నపాపకి సుశీలచేతనే పాడించారు.

పాటల పుస్తకంలో ఏనిమిదిక పాటకి పేరు బిచ్చగాళ్ల నాట్యం అని పెట్టేశారు. ఏమిటీ బిచ్చగాళ్ల నాట్యం? నీతచేత అలాంటి నాట్యాన్ని బి యన్. దర్శకత్వంలోనా మనం చూడ్డం?

డేన్స్ డైరెక్టర్ జగన్నాథశర్మని బి. యన్. రెడ్డి హరిదాసుగా తీసుకున్నారు. అసలు ఈ చిత్రంలో ఈ హరికథా సన్నివేశం కేవలం అనవసరం. ప్రింటులో రెండున్నర సేపుల ఈ హరికథని సెల్యులాయిడ్‌లోకి ఎందుకు ఎక్కించారో అర్థంకాలేదు. డేన్సు డైరెక్టర్ హరిదాసు వేషం కట్టడంతో — అయ్యవార్లంగారిని చెయ్యబోతే కోతి అయిందన్నట్లు అయిపూరుకున్నది. ఇలాటి హరిదాసు బి. యన్. బంగారుపాపలోనే కనిపించాడు!! ఈ హరికథని

(మిగతా 10 పేజీలో)

మరువకూడని మూడుపేర్లు!

కవిరాజ యన్. యన్. సేన్‌గారి
దశమూలారిష్ట—విస్తృతంగా విఖ్యాతిగాంచిన టానిక్. నరములకు బలమును కలుగజేయును. నరముల బలహీనత, వ్యసనభావము, నిస్సత్తువ, నిరుత్సాహము, మెదడుకు అలసట, మితిమీరిన పనివల్ల కలిగిన నీరసము, ఆయాసములకు సంబంధించిన అన్నిజబ్బులకు చక్కగాపనిజేయును. దీర్ఘమైన అతిసారవ్యాధిని పోగొట్టి జీర్ణశక్తి నభివృద్ధిపఱచును.

కవిరాజ యన్ యన్. సేన్‌గారి
ప్రసూతారిష్ట—గర్భవతులైన స్త్రీలకు, బిడ్డతల్లులకు బలవర్ధక ఔషధము. తల్లుల ఆరోగ్యమును సంరక్షించి, సహజ పూర్వస్థితికి తెచ్చును. చనుబాలను యిబ్బడి కంగా పెంపొందించును. ఆరోగ్యకరమైన బిడ్డలు పెరుగుటకు తోడ్పడును.

కవిరాజ యన్ యన్. సేన్‌గారి
కర్పూరారిష్ట—కలరా, అతిసార విరేచనములకు దివ్యౌషధము. వెనువెంటనే వ్యాధినరికట్టి త్వరగా రోగమును కుదుర్చును. ఒక చిన్న సీసా చేతిలో నున్నట్లయితే అనేకమంది ప్రాణాలను సంరక్షించుటకు తోడ్పడును.

కవిరాజ యన్. యన్. సేన్ & కో లిమిటెడ్
18/1, & 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు — కలకత్తా-1.

పి. ఆర్. గోపాల్ బ్రదర్స్ - ట్రంకురోడ్డు - నెల్లూరు
వారివద్ద గూడ యీ మందులు దొరకును

Venkatrama & Co.,

PUBLISHERS & BOOK SELLERS

NELLORE.

Books of Foreign & Indian Publishers in English. Hindi, Sanscrit & Telugu giving wide scope for selection are available with us. Special concession on all American Pocket Books will be given.

KINDLY PAY A VISIT.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
S. C. No. 1020 of 1954.

గోనుగుంట శేషయ్య —వాది.

(1) మాదారపు కొండయ్య వగైరా—ప్రతివాదులు.

3-వ ప్రతివాది కంచర్ల సూరయ్య అనేవారికి సాకిన్ - మాలకొండాపురం యడవల్లిపాలెం - కందుకూరు తాలూకా:-

యీ పెండుగువాది ప్రామిసరీనోటు బాపతు రు. 290/- లకు నీ వగైరాలపైన దావా దాఖలు చేసినందున నీ నోటీసు నిమిత్తం 4-4-1955 తేదీకి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు నీ అక్షేపణలు పైకోర్టుహాజరై తెల్పుకునేది.

—వెన్నెలగంటి శ్రీనివాసరావు—వాదివకీలు

కావలి డి॥ ము॥ కోర్టులో
O. P. No. 5 of 1955.

కంచుపాటి నాగయ్య — పిటీషనరు.

NILL —రెస్పాండెంటు.

యీ పెండుగున పిటీషనరు, లేటు కంచుపాటి ఎంగయ్యకు బర్మా-రంగూన్ రైల్వే కంపెనీలో Gratuity క్రింద రావలసిన 568 Kyats మొత్తం రు. 565-2-6 లు రాబట్టుకొనుటకు యీ కోర్టులో వారసు సర్టిఫికేటు ఇప్పించమని పిటీషన్ పెట్టియున్నాడు. అందుమీద కోర్టువారు 13-4-1955 తేదికి వాయిదా వేసినారు. యిందువిషయమై యెవరికైనా అక్షేపణలున్న యెడల వాయిదారోజు పగలు 10 గం॥లకు పై కోర్టుకుహాజరై తమఅక్షేపణలు తెల్పుకునేది.

—టి. రామమూర్తి — పి॥ అడ్వకేట్.

యోగ రత్నాకరము

ఆయురారోగ్యముల గోరువారందరు చదువదగినది ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13 లు. ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారివీధి — నెల్లూరు.

'బంగారుపాప' సమీక్ష

(9 వ పేజీ కొరవ)

బి. యన్. జోని "ఆర్టిస్టు" సమ్మతించదు గాని "బిజినెస్ మాన్" అవసరం అని వుంటాను!

కోటయ్య పెంపుడు మమకారాన్ని చూపించడానికి - బి యన్. చాలా పొడుగు సెల్యులాయిడ్ని ఖర్చుచేశాడనిపించింది. కోటయ్యగా రంగారావు నటన అన్ని సన్నివేశాల్లోనూ బాగా చేవుంది. అతని నటనలో సాటి పేచీ లేదు. డైరెక్టర్ బి యన్. అధికంగా ఖర్చు చేసిన సెల్యులాయిడ్ని గురించే. దీన్ని ఎస్టాబ్లిష్ చెయ్యడానికి అన్ని పాట్లు అవసరం లేదనుకుంటాను.

సెంటిమెంటున్ను "ప్లే" చెయ్యడంలో "జార్జి ఇలియట్" ప్రతిభావంతురాలైన రచయిత. ఆమె రచించిన ప్రఖ్యాత నవల "సైలస్ మార్నర్" "Silas Marner" ఆధారంగా బంగారుపాప చిత్రం తయారుచెయ్యబడింది. కానయితే "సైలస్ మార్నర్" కథాంత సన్నివేశాలలో వున్నంత బిగువు ఇందులో రాలేకపోయింది.

సెంటిమెంటున్నమీద బంగారుపాపలో బి. యన్. రెడ్డి అద్భుతంగా "ప్లే" చేశారు. ఈ "ప్లే" కారణంగా చిత్రం చూస్తున్నంతసేపూ చాలామంది కళ్లు చెమ్మగిలతాయి. నేను చెప్పాల్సివస్తే "సెంటిమెంటున్నమీద ప్లే" చెయ్యాలన్న బి. యన్ - కృషి కారణంగా కథ "డ్రేగ్" అయిందంటాను. ఇంత ఎక్కువ సెంటుమెంటున్న వున్న చిత్రం తెలుగులో ఇంతవరకూ రాలేదంటే అతిశయోక్తి కాదు.

చిత్రంలో రామి, గోపాలస్వామి పాత్రలకి అంత ప్రాధాన్యతని బి. యన్. ఎందుకిచ్చాడో అర్థంకాలేదు. అంత మంచి హృదయము, చక్కని శారీరకసౌష్ఠవమున్న కోటయ్య లాంటివాణ్ణి కాదని, రామి, పంగనామాల బక్కజంబుకాన్ని ఎందుకువరించి కోటయ్యలాంటి అమాయకుణ్ణి వంచించి, ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థంకాకుండా ఉంది.

పార్వతి అంటే మనోహర్ భార్య! నాలుగు కాన్పులు అక్కరకురాకపోగా, సంతానాన్ని కనే అర్హతకే దూరంఅయిపోయిన స్త్రీకి సర్వసాధారణంగా పిల్లల్ని చూస్తే ఎంతో పొంగిపోతుంది హృదయం. ఆ సమయంలో ఎక్కువ తక్కువలు కాని, కులాలు కాని, సంప్రదాయాలు కాని అడ్డురావు. పిల్లల్ని కనడానికి దూరమైన స్త్రీ పిల్లల్ని ప్రేమించడమే సహజంగాగల దవుతుంది. కాని ప్రేక్షకుడు సత్యాన్ని ఒక్కటూపు చూపి సానుభూతిని సంపాదించడమే కర్తవ్యంగా పెట్టుకొన్నందున — బి. యన్. పార్వతిచేత పాపకట్ల కఠినంగా వ్యవహరింప చెయ్యడం నాకు సమంజసంగా కనిపించలేదు. పిల్లల బొమ్మల్ని, పిల్లల ఆటవస్తువుల్ని చూసి సంతమాతృత్వాన్నే గుండెలో ప్రక్కదలిపోయిన పార్వతి — చిన్నపాపకట్ల అలా ఎలా వ్యవహరించగలిగింది అన్నది ఆలోచించవలసిన ప్రశ్న కాదా?

నమ్మినవాళ్లు మనిషి నమ్మకాన్ని దోచేసి, నిందితుణ్ణిచేసినా — ఆ మనిషిలో పుదయించిన రాక్షసత్వాన్ని సైతం వెన్నలా కరిగించి అతణ్ణి దయాసముద్రుణ్ణిచేయగలవాతావరణం వుండకపోదు అన్న సందేశాన్ని అందించే చిత్రం బంగారుపాప. హృదయానికి హత్తుకోపోగలిగినట్లున్నాయి ఇందులోని కొన్ని సన్నివేశాలు. పార్వతికి పిల్లల బొమ్మల గదిని చూపించడం, పాప మనోహర్లు కలుసుకోవడం, కోటయ్యకి డబ్బుల పళ్ళేన్ని అందించడం — ఇంకా ఇలాంటి "టచెస్" బి యన్. గొప్పతనాన్ని నిలబెట్టాయి.

అద్దేపల్లి రామారావు సంగీత దర్శకత్వంలో రెండుమూడు పాటలు మంచి పాకానపడ్డాయి. సంగీతం శాస్త్రీయంగానే వున్నా చిత్ర విజయానికి పెద్ద దోహదం చెయ్యలేకపోయింది. రీరికార్డింగ్ మ్యూజిక్ కొన్ని సన్నివేశాలలో అద్భుతంగావుంది.

ఫోటోగ్రఫీ వాహినీస్టేండర్డుకంటే దిగివున్నట్లు కనిపించింది. కృష్ణకుమారి, కాంచన, రామశర్మ మొదలైనవాళ్ల ముఖాల క్లోజప్స్ని చూస్తే జాలివేస్తుంది.

హరిబాబు మేకప్ "అంతర్థాన"మై పోయింది. కాంచన ముఖం ఎంత ఘోరంగా తయారయిందో చూడండి. రామశర్మ మూతి పేడిమూతిలా వుండకుండా చిన్న మీసం పెడితేనేం? పేరుగడించుకున్నాడు కాబట్టి హరిబాబు మేకప్ ఎలా చేసినా చెల్లిబడి అయిపోతుందనుకొని వుంటాడు. ఏకో ఒకటి రెండుపాత్రల మేకప్ విషయంలో శ్రద్ధతీసుకుంటే అయిపోనట్లేనా?

బంగారుపాప ఎడిటింగ్ కూడా అంత "షార్ప్"గా లేదు.

మనోహర్ గా జగ్గయ్యనటన అపురూపంగా ఉంది. రామదాసుగా రమణారెడ్డి మంచి గోకడ పోయాడు. చిన్నపాత్రేఅయినా కోటయ్యగా రంగారావునటన పూర్ణస్వరూపాన్ని సంతరించుకొంది. ఇది బంగారుపాప చిత్రంకాదు. నిజానికి కోటయ్య చిత్రం. సుందరరామయ్యగా డాక్టర్ శివరామకృష్ణయ్య సహజంగా నటించారు. శంకర ఎప్పటి "స్టీరియో టైప్" చూపించారు. బి. యన్. రెడ్డి దర్శకత్వంక్రింద రామశర్మని బాగా ఆశించాను కాని ఆశించినంతగా లేకపోయింది. కృష్ణకుమారి కొంచెం మెరుగనిపించింది. మంగమ్మగా నటించిన హేమలత ఈ చిత్రంలో చాలా చక్కగా నటించింది. కాంతగా జమున, సరోజినిగా కాంచన, పార్వతిగా విద్యావతి, రామిగా జయలక్ష్మి పాత్రోచితంగా నటించారు.

"బంగారుపాప" చిత్రం నా దృష్టికి ఎలా ఉందో ఇక్కడ చిత్రించాను. బి. యన్. మీదున్న గౌరవమర్యాదలు కారణంగా — నాకు తోచినదాన్ని తోచినట్లుగా మీముందు వ్యక్తంచేశాను. ఈ "వ్యక్తాన్ని" సమ్యగ్విధానంలో అందుకోవాలని కోరుతూ — వాహినీ నిర్మించబోతూన్న చిత్రం "బొమ్మలకొలువు" అయినా వాహినీ స్టేండర్డుని మల్లీశ్వరికంటే పైకి తీసుకువెళ్ళేట్లు కృషి జరపాలని ఆశిస్తున్నాను.

కావలి డి॥ ము॥ కోర్టులో
అసలు 153 of 48. E. P. 445 of 54

నల్లపరెడ్డి సుబ్బారెడ్డి —వాది.

నాగారెడ్డి వెంకటరమణారెడ్డి —ప్రతివాది.

సదరు పెండుగులో వెంగుమూరు పరమశివయ్య తాలూకు, కావలితాలూకా అయితంపాడు గ్రామంలోని నె 66 రు పట్టా పైమాయికి నె 115 రు బ్లాకు నె 19 రు గల పడమటి కంచ మాగాణి యె 1-20 టిలకు హద్దులు:- [తూ] కాటి సుబ్బమ్మభూమి [ద] పంటకాల్వ [ప] గంజం అంకడు భూమి [ఉ] పంట కాల్వ. ప్రిఫుం రు 721—0—0 లు

యీటంచావాయిదా 4-4-1955 తేది.

—యం. దశరథరామిరెడ్డి,
వాదిప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 411 of 54. O. S. 569 of 47.

తంగిరాల వెంకమ్మ —వాది,

(1) తంగిరాల చిదంబరయ్య (3) ఆ గోపాలకృష్ణయ్య —1 to 3 ప్రతివాదులు.

1 and 3 ప్రతివాదులకు సేలునోటీసు యీ పెండుగులో ప్రొక్లమేషన్ సెటిల్ చేయు నిమిత్తము ఇ. పి. 5-4-55 తేదికి వాయిదా వేయబడియున్నది. గాన మీకు గల అక్షేపణలను పై కోర్టువారికి తెలుపుకోవలెను.

—జి. వి. సుబ్రహ్మణ్యం-వాదిఅడ్వకేట్.

రెండవ పంచవర్ష ప్రణాళిక: సహకారుల, రైతుల సమావేశాలు

యీ నెల 12, 14 తేదీలలో సహకార, వ్యవసాయశాఖల యా జమా ఖ్యాన రెండవ పంచవర్ష ప్రణాళికలో నెల్లూరుజిల్లాలో సహకార సంఘాల, వ్యవసాయ అభివృద్ధి పథకాలికలు చర్చించుటకు, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోను, పురమందిరంలోను సమావేశాలు జరిగినవి. సహకారుల సమావేశానికి అడిషనల్ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం, వ్యవసాయదారుల సమావేశానికి అగ్రికల్చరల్ డైరక్టరు శ్రీ ఐ. వి. నాయుడు గారలు అధ్యక్షతవహించారు. జిల్లాలోని ప్రముఖ సహకారులు, ప్రముఖ వ్యవసాయదారులు ఆయా సమావేశాలలో పాల్గొన్నారు.

ఈ సమావేశాలు కరపత్రంతో కూర్చబడినవేగాని, పత్రికలు ముందుగా తెలియచేయబడలేదు. అందువల్ల ఎక్కువమంది రైతులు పాల్గొనలేకపోయారు. జాతీయ ప్రణాళికలు గ్రామప్రజల శ్రేయస్సుకు సంబంధించినవట్టివి. అలాంటప్పుడు టవున్లోని ప్రజలనే అక్కడి కప్పడం మార్చినందువల్ల లాభంలేదు.

ఈ సమావేశాల చర్చలధోరణి చాల మితవాద దృక్పథంగా వుంటింకేగాని, తాము చర్చించేది ప్రణాళికలని, సూక్ష్మ సామ్యవాదలక్ష్యం ఎక్కడా చర్చలలో గోచరించకపోవడం విచారకరం. "ఎన్ని సహకార సంఘాలు స్థాపించాలి", "ఎన్ని బిల్ డొల్లర్లు టార్గెట్లు కావాలి" అనే పాత ధోరణితప్ప అత్యధిక సంఖ్యాకులైన సామాన్యప్రజల, బీద మధ్యతరగతి రైతుల ప్రయోజనాలు, అవసరాలేమిటి అన్న విషయం విస్మరించబడింది. అందువల్ల యీ సమావేశ కర్తల వుద్దేశ్యం విఫలమైందనే చెప్పవలసివుంది.

కావున వివిధ ప్రాంతాల అవసరాలను ముందుగా కనుగొని, వ్యాపితియిచ్చి విస్తృతమైన సమావేశాలు జరగాలి. నెల్లూరు జిల్లాకు సంబంధించిన రెండవ పంచవర్ష ప్రణాళికను సామాన్య ప్రజల శ్రేయస్సును దృష్టిలో నుంచుకొని రచించవలసినదిగా తదధికారులను కోరుచున్నాం.

—మా వి.

వసంతకుసుమాకరము

అతిమూత్రము, మధుమేహము, మొదలగుమేహవ్యాధులు పోగొట్టి ఆరోగ్యము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము. చింతలపూడి.

—:బ్రాంచి:— ట్రంకురోడ్, నెల్లూరు.